క్లుప్తంగా

10 సెల్‌ఫోన్లు స్వాధీనం



ఉండవెల్లి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీకి గురైన 10 సెల్‌ఫోన్లను గురువారం రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్‌ఐ మహేష్ తెలిపారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేసి రికవరీ చేసి బాధితులకు అప్పగించామన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్‌ఐ కుమార్, కానిస్టేబుల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



మల్దకల్: మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం తహసీల్దార్ షాహిదాబేగం, ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్, గ్రామస్తులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బోర్డు బహూకరణ



గట్టు: మండలంలోని పెంచికలపాడు పంచాయతీ కార్యాలయానికి భవిష్యభారత్, ఎల్‌టీఐమైండ్‌ట్రీ ఫౌండేషన్ సహకారంతో గురువారం డిజిటల్ సూచిక బోర్డును అందించారు. ఇక నుంచి పంచాయతీకి సంబంధించిన ప్రతి విషయం డిజిటల్ సూచిక బోర్డు ద్వారా వివరాలను తెలియజేస్తున్నట్లు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో హలీంపాష, శివప్ప, డీలర్ ప్రాణేష్, రంగస్వామి, నారాయణ, బస్వరాజు, భాస్కర్, రాముడు, ఉరుకుందు, రాముడు, హనుమంతు, చౌడప్ప, పరశురాం, నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ

ఉండవెల్లి: మండలంలోని జాతీయ రహదారిపై ఉత్తరాఫీడ్స్ ఎదురెదుగా ట్యాంకర్‌ను లారీ ఢీ కొట్టినట్లు బుధవారం అర్ధరాత్రి స్థానికులు తెలిపారు. ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో రాత్రి సమయంలో వాహనాలను హైవే సిబ్బంది నివారించి, అదుపు చేశారు. గురువారం పోలీసులను వివరణ కోరగా.. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

బాలల హక్కులపై అవగాహన



రాజోళి: మండలంలోని పడమటి గార్లపాడు గ్రామంలో ఉపాధి పని చేస్తున్న కూలీలకు బాలల హక్కుల సంరక్షణ శాఖ ఓఆర్‌డబ్ల్యూ లక్ష్మీదేవి గురువారం బాలల హక్కులు, సంరక్షణపై అవగాహన కల్పించారు. బాలలకు సంరక్షణ, భవిష్యత్ కోసం ఉన్న హక్కులను కాలరాసే వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. బాల, బాలికలు బడిలోనే ఉండాలని, వారిని పనికి తీసుకెళ్లడం, చిన్న వయసులోనే వివాహాలు చేయడం వంటి చర్యలపై పాల్పడితే జైలు శిక్ష విధిస్తారని తెలిపారు.

దివ్యాంగులకు ఇంటర్వ్యూలు

రాజోళి: సోషల్ వెల్ఫేర్ ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సబ్సిడీ రుణాలకు గురువారం రాజోళి ఎంపీడీఓ ఖాజా మొయినుద్దీన్, వడ్డేపల్లి, రాజోళి ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, పుష్ప ఆధ్వర్యంలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఒక్క యూనిట్‌కు 69 మంది దరఖాస్తు చేసుకోగా అందరిని ఇంటర్వ్యూ చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు రిజ్వాన, మద్దిలేటి పాల్గొన్నారు.

వైద్య శిబిరం

అలంపూర్: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో గురువారం కర్నూల్‌లోని అమీలియో ఆస్పత్రి వారు జీహెచ్‌కే సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు లక్ష్మీప్రసాద్, రమాదేవి, ఆసియా, కళ్యాణి ప్రజలకు బీపీ, షుగర్, ఈసీజీ, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు.

‘పది’ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

సాక్షి, నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు తెలిపారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పది పరీక్షలు కొనసాగుతాయన్నారు. విద్యార్థులు అరగంట ముందే కేంద్రాలకు వచ్చి, ప్రశాంతం పరీక్ష రాయాలని సూచించారు. ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల పరిసరాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

- మల్దకల్ మండల వ్యాప్తంగా 479 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్ చెప్పారు. మూడు పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.
- ఉండవెల్లి మండల కేంద్రం ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఎంఈఓ రామకృష్ణ పరిశీలించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో 136 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 140 మంది విద్యార్థులు, ప్రాథమిక పాఠశాలలో 133 మంది కలిపి మొత్తం 409 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో సీఎస్‌లు, డీఓలు, నిర్మల జ్యోతి, వెంకటేశ్వర్ రెడ్డి, హరున్ రషీద్, వేణుగోపాల్ పాల్గొన్నారు.
- వడ్డేపల్లి పురపాలికలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలను ఎంఈఓ నరసింహ, చీఫ్ సూపరింటెండెంట్ అమరేందర్‌రెడ్డి పరిశీలించారు. రాఘవేంద్ర పాఠశాలలో 280 మంది విద్యార్థులు, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 260 మంది, స్థానిక శివానీ హైస్కూల్‌లో 217 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు.
- కేటీదొడ్డి మండలంలోని నందిన్నె, పాతపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాల్లో 343 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు చీఫ్ సూపరిటెండెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.
- ఇటిక్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 8 పాఠశాలలకు చెందిన 191 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. వీరిలో 70 మంది విద్యార్థులు ఆంగ్ల మాధ్యమం, 121 మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో పరీక్ష రాస్తారని తెలిపారు.
- అలంపూర్ పట్టణంలోని పదో తగతి పరీక్షా కేంద్రాలను అలంపూర్ సీఐ రవిబాబు, ఎంఈఓ అశోక్‌కుమార్ గురువారం పరిశీలించారు. మొత్తం 348 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని క్యాతూర్‌లో 26 మంది విద్యార్థులు, లింగనవాయిలో 16 మంది, మిగిలిన 306 మంది విద్యార్థులు అలంపూర్‌లో పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.



ఉండవెల్లిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గదులను పరిశీలిస్తున్న ఎంఈఓ రామకృష్ణ



అలంపూర్‌లో పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న సీఐ, ఎంఈఓ



కేటీదొడ్డిలో సమావేశమైన ఉపాధ్యాయులు



శాంతినగర్‌లో..



మల్దకల్ పరీక్ష కేంద్రంలో..

శ్రీశైల యాత్రికులకు అన్నదానం



శ్రీగర్‌లో భక్తులకు పండ్లు పంపిణీ చేస్తున్న భక్తులు



అయిజలో మజ్జిగ పంపిణీ చేస్తున్న పట్టణవాసులు

అయిజ: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు ప్రతినిత్యం వేలాది భక్తులు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి అయిజ మండలం మీదుగా పాదయాత్ర కొనసాగిస్తున్నారు. అయితే గురువారం మాజీ ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్న శివ భక్తుల ఆకలి, దప్పికలు తీర్చేందుకు ఆహారం ఏర్పాటు చేశారు. వారం రోజుల పాటు పాదయాత్ర చేసే భక్తులకు తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు అల్పాహారం, భోజన వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా పాదయాత్ర చేసే భక్తులకు మండల కేంద్రంలో యువకులు తాగునీరు, మజ్జిగ అందిస్తున్నారు.

మానవపాడు: మండలంలోని అంతరాష్ట్ర రహదారి గుండా కర్ణాటక నుంచి శివ భక్తులు గురువారం పాదయాత్రగా శ్రీశైలానికి బయలుదేరారు. మండలంలోని శ్రీగర్‌కాలనీలో జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు.

గట్టు: కర్ణాటక నుంచి పాదయాత్రగా శ్రీశైలానికి వెళ్తున్న భక్తులకు గట్టులో శ్రీసాయిబాబా రైస్ మిల్లు ఓనర్ కేపీ అంబుసా, ప్రమీలాబాయి దంపతులు అన్నదానం చేశారు. కర్ణాటకలోని బిజాపూర్ జిల్లా శ్రీసిద్ధేశ్వర కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్న భక్తులకు ప్రతి ఏటా అన్నదానం చేస్తున్నామని వారు తెలిపారు.

చౌడేశ్వరి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



రాజోళి: మండలకేంద్రంలోని చౌడేశ్వరి మాత ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేసి 41 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేయడంతో పాటు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బసవరాజు సిద్ద రమేష్, పురుషోత్తంరెడ్డి, వట్టి వెంకటేష్, దేవాంగ కుల సభ్యులు తదిదరులు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంక్‌లను శుభ్రంగా ఉంచాలి

- మిషన్ భగీరథ క్వాలిటీ కంట్రోల్ డీఈ లక్ష్మీనారాయణ
- పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే చర్యలు



ట్యాంక్ పరిసరాలను పరిశీలిస్తున్న డీఈ లక్ష్మీనారాయణ

మానవపాడు: తాగునీటి ట్యాంక్ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మిషన్ భగీరథ క్వాలిటీ కంట్రోల్ డీఈ లక్ష్మీనారాయణ సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలంలోని చిన్నపోతులపాడులో తాగునీటి ట్యాంక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారంలో మూడు సార్లు తాగునీటి ట్యాంక్‌లను శుభ్రం చేస్తున్నారా.. లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలోని నీటి నాణ్యతను పరిశీలించే క్లోరోస్కోప్‌తో పరీక్షలు చేయాలని సూచించారు. గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా భగీరథ తాగునీటిని అందించాలన్నారు. కార్యక్రమంలో మిషన్‌భగీరథ ఏఈ రాఘవేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదిశిలావాసుడికి బంగారు హారం వితరణ



మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభు లక్ష్మీవేంకటేశ్వరస్వామికి గద్వాలకు చెందిన బాణాల విజయసారథి దంపతులు 5 గ్రాముల బంగారు హారం వితరణగా అందించారు. గురువారం ఆదిశిలా క్షేత్రంలో పూజలు చేసిన అనంతరం దాత ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, అర్చకులకు బంగారు హారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేషాచారి, రవిచారి, చంద్రశేఖర్‌రావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

రాజోళి: రేషన్ దుకాణాల్లో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్‌గౌడ్ డీలర్లను హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని 11, 12, 14, 15, 17 రేషన్ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో ఉన్న స్టాక్, రికార్డులను పరిశీలించారు. రికార్డుల లెక్క మేరకే స్టాక్ ఉండాలని, నిబంధనల ప్రకారం ప్రజలకు రేషన్ పంపిణీ చేయాలన్నారు. రేషన్ పక్కదారి పట్టినా, ప్రజలకు రావాల్సిన కోటాలో తక్కువ ఇచ్చినా, ఇతర అక్రమాలకు పాల్పడినా కఠిన తీసుకుంటామన్నారు. కాంటాల్లో తేడాలు చేసి ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తే దుకాణం రద్దు అవుతుందని తెలిపారు.



రేషన్‌షాపులో రికార్డులు పరిశీలిస్తున్న ప్రశాంత్ గౌడ్

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



గట్టు: మండలంలోని గొర్లఖాన్‌దొడ్డిలో గురువారం నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్ భూమిపూజ నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్ మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంతో వీధులు పరిశుభ్రంగా ఉండడంతో రోగాలు దరిచేరవని తెలిపారు. కాంట్రాక్టర్ సీసీ రోడ్డు పనులను నాణ్యతగా, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహ్మద్, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి, బజారి, సంతోష్, రంగస్వామి, తిమ్మప్ప, సిద్ధప్ప, నారాయణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ కృషి ఫలితంగానే వర్గీకరణ



అలంపూర్: అలంపూర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో ఎలీషా, రాజు, జయన్న, రాఘన్న, భాస్కర్, మహేంద్ర, రవి, నాగమద్దిలేటి, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందేనా?

అలంపూర్ రూరల్: మండలంలోని గ్రామాల్లో ఉపాధి కూలీలకు జాబ్ కార్డులు ఇవ్వనందున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని శిండవరం గ్రామంలో గురువారం ప్రజల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు, ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తిస్తున్నామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ కూలీలకు సకాలంలో జాబ్ కార్డులు ఇచ్చి ఉంటే ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు వచ్చేవని, అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపేద కూలీలకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. అధికారులు స్పందించి ప్రజలకు జాబ్ కార్డులు ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి నిధులు విడుదల చేయడంతో పాటు కూలీల సంఖ్య పెంచాలని కోరారు. శింగవరం-2 లో చేతి పంపులు చెడిపోయి ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదని, మిషన్ భగీరథ నీళ్లు సైతం రావడం లేదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జయన్న, పురుషోత్తం, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకానికి అర్హులను గుర్తించండి

అయిజ: పీఎం విశ్వకర్మ పథకానికి అర్హులను గుర్తించాలని బీజేపీ మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ కోరారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బీజేపీ నాయకులు ఎంపీడీఓ వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ.. మండలంలోని మేడికొండ పంచాయతీ పరిధిలో పీఎం విశ్వకర్మ పథకానికి లబ్ధిపొందేందుకు ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని, పంచాయతీ కార్యదర్శి లాగిన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించాల్సి ఉండగా.. లాగిన్ పనిచేయకపోవడంతో ఏడాది నుంచి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాపోయారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భీమసేనరావు, వెంకటేష్, రఘు, తిమ్మప్ప, రాముడు పాల్గొన్నారు.



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఎండ నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కిష్టాపురంలో ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ పాకెట్లు అందిస్తున్న ఎంపీడీఓ వెంకటయ్య



కోనేరులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అలంపూర్ రూరల్: రోజురోజుకూ ఎండలు ముదురుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని గురువారం మండలంలోని కోనేరు గ్రామంలో ప్రజలకు కళాకారులు అవగాహన కల్పించారు. కలెక్టర్ బీఎం సంతోష్ సూచన మేరకు డీపీఆర్‌ఓ ఆరిఫుద్దీన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల అధ్యక్షుడు మహ్మద్, రాహుల్ నేతృత్వంలో ఎండ నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆటపాటలతో వివరించారు. కార్యక్రమంలో కళాకారులు రమాదేవి, హజరత్, కేశవులు, భూపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూలీలు..

అయిజ: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు ఎండబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ వెంకటయ్య సూచించారు. గురువారం మండలంలోని కిష్టాపురంలో నిర్వహిస్తున్న ఈజీఎస్ పనులను ఎంపీడీఓ పరిశీలించి, కూలీలకు ఓఆర్‌ఎస్ పాకెట్లు అందించారు. ఈసందర్భంగా కూలీలకు తాగునీటి వసతి కల్పించాలని, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని, ప్రథమ చికిత్స బాక్స్‌లు అందుబాటులో పెట్టాలని ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. కొలతల ప్రకారం ప్రతి రోజు రూ. 300 కూలీ వచ్చే విధంగా పనిచేయాలని కూలీలకు సూచించారు.

దీర్ఘకాలిక వ్యాధులపై స్పెషల్ డ్రైవ్

- వేసవి నేపథ్యంలో ఓఆర్‌ఎస్ పాకెట్లు పంపిణీ
- జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యకిరణ్మయి

మానవపాడు: దీర్ఘకాలిక వ్యాధులపై స్పెషల్ డ్రైవ్ స్క్రీనింగ్ పూర్తి చేయాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్య కిరణ్మయి వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన ఆమె మాట్లాడుతూ.. బీపీ, షుగర్ తదితర వ్యాధులపై గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఈ నెల చివరి వరకు పరీక్షలు పూర్తి చేసేందుకు వైద్య సిబ్బంది చొరువ చూపాలని ఆదేశించారు. అనంతరం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ రిపోర్టులను పరిశీలించారు. 90శాతం రిపోర్టులను అప్‌డేట్ చేసిన బోరవెల్లి, అమరవాయి ఏఎన్‌ఎమ్‌లను అభినందించారు. ప్రతి ఒక్కరూ ఈ నెల చివరికలా స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. అన్ని ప్రోగ్రాంలపై రివ్యూ నిర్వహించారు. వేసవి నేపథ్యంలో గ్రామాల్లో ఓఆర్‌ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైతే వెంటనే ఆస్పత్రికి తరలించాలన్నారు. వడదెబ్బలకు గురైన వారికి ప్రత్యేక చికిత్స అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శ్యాంసుందర్, పీఎస్సీ మెడికల్ ఆఫీసర్ యాకుబ్, సూపర్‌వైజర్లు చంద్రన్న, అక్కమ్మ, ఫార్మాసిస్ట్ తిరుమాల్‌రావు, ఏఎన్‌ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మానవపాడు ఆరోగ్యకేంద్రంలో తనిఖీ చేస్తున్న జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యకిరణ్మయి

పెండింగ్ బకాయిలు చెల్లించండి

ఇటిక్యాల: మండలంలోని వివిధ గ్రామాల మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు గతంలో తీసుకున్న రుణాలకు సంబంధించి మొండి బకాయిలను వెంటనే చెల్లించాలని హైదరాబాద్ సెంట్రల్ బ్యాంక్ అధికారి బాషానాయక్ అన్నారు. గురువారం మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు బ్యాంకులు మహిళా సమాఖ్య సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయన్నారు. దీనిలో భాగంగా 2007 సంవత్సరం నుంచి 2020 వరకు వివిద సంఘాలు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించకపోవడంతో మొండి బకాయిలు పేరుకోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటిక్యాల సెంట్రల్ బ్యాంక్ నుంచి దాదాపు రూ.47.50 లక్షల వరకు సమాఖ్య సంఘాల ద్వారా బకాయిలు రావాల్సి ఉందన్నారు. మార్చి నెల చివరి నాటికి సమాఖ్య సంఘాల బకాయిలు వన్‌టైం సెటిల్మెంట్ కింద 30 శాతం మేర రూ.16.50 లక్షలు చెల్లించి రుణ విముక్తులు కావాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కురుమయ్య, ఫీల్డ్ అధికారి సుస్మిత, సీసీలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సెంట్రల్ బ్యాంక్ అధికారులు

15 నెలల్లోనే చారిత్రాత్మక నిర్ణయాలు

గద్వాలటౌన్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లు ఆమోదం లభించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. పార్టీ ఇన్‌చార్జి సరిత ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రధాన చౌరస్తాలో ఉన్న అంబేడ్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఎస్ కేశవ్, శంకర్, తిరుమలేష్, ఇసాక్, నల్లారెడ్డి, మధుసూదన్‌బాబు, కోటేష్, మోహన్‌రావు, డీటీడీసీ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అయిజ: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణపై చొరువ చూపిందని కాంగ్రెస్ నాయకులు గురువారం మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జయన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, మైనర్ బాబు, గాల్‌రెడ్డి, బసవరాజు, మహబూబ్ పాషా, రవీందర్, ఆంజనేయులు, రాజునారాయణ తదితరులు పాల్గొన్నారు.



గద్వాలలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సరిత